# తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

Date: 23-10-2016

## CPS రద్దుకై చలోడిల్లి విజయవంతం చేయండి!

**- నాగటి నారాయణ, STFI ఉపాధ్యక్షులు**

CPS రద్దుకై నవంబర్ 29 నిర్వహించే మార్చ్‌టు పార్లమెంటును విజయవంతం చేయాలని, నూతన జిల్లాల్లో విద్యారంగ వికాసం కోసం నాణ్యమైన విద్య, ఇంగ్లీషు మీడియం కెజి తరగతులను సాధించుకోవాలని స్కూల్‌టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు **నాగటి నారాయణ** టిఎస్‌యుటిఎఫ్ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

నేడు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు **ఎ.నర్సిరెడ్డి అధ్యక్షతన** జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నారాయణ ముఖ్య అతిథిగా హాజరై సందేశమిచ్చారు. నాణ్యమైన విద్య సాధించడంకోసం ప్రతి తరగతిగదికి ఒక టీచర్‌ను నియమించడం, సమగ్ర మూల్యాంకనం శాస్త్రీయంగా అమలుచేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఆ ప్రయత్నాలను విస్మరించి నాన్‌డిటెన్షన్ పాలసీని అమలుకు పూనుకొంటే అణగారిన వర్గాలకు చదువులు దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు.

శాస్త్రీయ విజ్ఞానం అందించేందుకు తగిన పాఠ్యాంశాలు రూపకల్పన చేయడం, ప్రయోగాల ద్వారా వాస్తవాలు నిర్ధారణ చేసుకొంటూ విద్యార్థులు నేర్చుకొనే విధానానికి కేంద్రప్రభుత్వం స్వస్తిచెబుతుందని జాతీయ మహిళా విభాగం కన్వీనర్ **యం.సంయుక్త** వివరించారు. అశాస్త్రీయ భావజాలం సమాజంలో చాలావేగంగా వ్యాప్తిచెందుతుందని యజ్ఞాలు, దేవుళ్ళకు ముడుపులు చెల్లించడం వల్ల ప్రజల కడగండ్లు పోవని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజానుకూలపాలన సాగించాలని ఆమె కోరారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచడంకోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి విమర్శించారు. కెజి తరగతులు లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలలో 4వ తరగతి వరకు ఇంగ్లీషుమీడియం లేకుండా 5 నుండి ఏ విధంగా బోధిస్తారో తెలపాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి **చావ రవి** నూతనంగా ఎన్నికై వచ్చిన 31 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సంఘం నిర్మాణం, కార్యకలాపాలు నిర్వహించటం కోసం సూచనలు ఇచ్చారు. పాఠశాలల్లో చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూనే, పాఠశాలల అభివృద్ధికోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు కృషిచేయాలని కోరినారు.

**తీర్మానాలు:**

1. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కె.జి. తరగతులు మరియు సమాంతరంగా ఇంగ్లీషు మీడియం తరగతులను రాష్ట్ర ప్రభుత్వమే ప్రారంభించాలి.
2. ఎయిడెడ్ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వము స్వాధీనము చేసుకొని, అభివృద్ధి చేయాలి.
3. జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు, 66 ఉపవిద్యాధికారి పోస్టులు, 40 మండల విద్యాధికారుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలి.
4. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో స్వీపర్ మరియు ఆఫీసు సబార్డినేటు పోస్టులను మంజూరు చేసి, నియామకాలను వెంటనే పూర్తి చేయాలి.

5. ప్రభుత్వ పాఠశాలల్లోని (ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ, అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్) ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి.

6. మధ్యాహ్న భోజనము రేట్లను ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.12 చొప్పున, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10 చొప్పున పెంచాలి. భోజనము తయారుచేసే ఏజెన్సీలకి హెల్పర్స్ పారితోషకాన్ని రూ.3000/-లకు పెంచాలి.

7. సిపియస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు ఉపాధ్యాయులందరికి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. 2003 డియస్సీ ఉపాధ్యాయుల నియామకాలను జూన్ 2004 నుండి నోషనల్‌గా ఇవ్వాలి.

8. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నష్టం కల్గించిన యాక్ట్ 37/2005 మరియు పండిట్లకు నష్టం కలిగించిన యాక్ట్ - 1/2005ను సవరించి ప్రాస్పెక్టివ్‌గా అమలు చేయాలి.

9. సర్వీసు రూల్స్ త్వరగా జారీ చేయుట కొరకు రాష్ట్ర ప్రభుత్వము ఢిల్లీకి ప్రత్యేక అధికారిని పంపించాలి.

10. పి.ఆర్.సి. అరియర్స్‌ను వెంటనే చెల్లించాలి. హెల్త్‌కార్డుల ద్వారా ఉచిత వైద్యము అందించుటకు తగు చర్యలు తీసుకోవాలి. ఎయిడెడ్, మోడల్ స్కూల్స్ మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలి.

11. స్పెషల్ టీచర్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలి.

12. యస్‌యస్‌సి స్పాట్ రేట్లను నామమాత్రం పెంచిన జి.ఓ.ను రద్దు చేసి, పాత రేట్లను రెట్టింపు చేయుచూ జి.ఓ.ను విడుదల చేయాలి.

13. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేయుచున్న సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలి. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌ను పాఠశాలలుగా మార్చిన వాటికి ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి.

14. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన దళితులకు 3 ఎకరాలభూమి ఇవ్వటం, వారిపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్టవేస్తూ, రక్షణ కల్పించాలి. గిరిజనుల పోడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వటం ఉపాధి పనులు, రోజులు పెంచటం, కనీస వేతనాలు ఇవ్వటం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, నకిలీ ఎరువులు-నకిలీ విత్తనాలు విక్రయించిన/విక్రయిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని యుతకు హామీ ఇచ్చిన విధంగా 2.5 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని జరుగుతున్న మహాజన పాదయాత్రకు సంఘీభావం తెల్పుతూ, వాటి సాధనకోసం జరిగే పోరాటాలలో ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా/పరోక్షంగా భాగస్వాములు కావాలని కోరుచున్నాం.

ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి, సిహెచ్.దుర్గాభవాని, సీనియర్ నాయకులు ఎం.ఎ.కె.దత్, రాష్ట్ర కోశాధికారి ఎన్.కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శులు బి.నరసింహారావు, సిహెచ్.రాములు, టి.లక్ష్మారెడ్డి, ఎన్.సరళ, యం.దేవదాసు, ఎస్.సదానంద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సిహెచ్.వి.రాజన్‌బాబ్ 31 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

(ఎ.నర్సిరెడ్డి)
అధ్యక్షులు

(చావ రవి)
ప్రధాన కార్యదర్శి